మా విశ్వవిద్యాలయ ప్రాంగణం,
సాంస్కృతిక కళా ప్రాంగణం.
మా అందరి భవితవ్యపు బంగారు బాట
సభ్యతా సంస్కారాల పరిమళాలమూట
మరెన్నో శీతల కుహూరవాల కోట
ప్రగతి శీల సమభావాల పూదోట.

స్త్రీ సహజమైన కంఠంతో, భావయుక్తంగా, ఆవేశాన్ని చిందులేయిస్తూ, అందర్నీ ఆకట్టుకొంటూ స్వీయ కవితా పఠనం కావిస్తోందా ఆమని. సెనాసభావనిలోకి ప్రవేశించేటప్పటికి. అది మా యూనివర్శిటీ అసెంబ్లీ హాలు. ఆ సాయంత్రం మా యూనివర్శిటీ విద్యార్థినులంతా, స్త్రీ సంక్షేమ శాఖామాత్యుల అధ్యక్షతన సమావేశమై, 'కట్నాలాశించే యువకుల్ని పెండ్లాడమని ప్రమాణ స్వీకారాలు చెయ్యబోతున్నారు. ఇక్కడికి రావాలని బయలు దేరబోయే ప్రయత్నం చెయ్యబోతుండే మా ఆవిడ అప్పుడే ఏం తొందరండీ! యువకుల్ని వదిలి, మీ వంటి మధ్య వయస్కులను పెండ్లాడతామని ఏం శపథం చెయ్యబోవటం లేదుగా. కాస్సేపు కూర్చోండి" అంటూ కూర్చోబెట్టి, కాకరకాయ కబుర్లతో కాస్సేపు కాలక్షేపం జరిపి, మరీ వదిలిపెట్టడంతో. నే నక్కడికి చేరేటప్పటికే, సభ ప్రారంభించేసినట్లున్నారు. పైగా హాలంతా జనం.

అజ్ఞాన తిమిరాంధకారాల్ని
పటాపంచలు చేసే కమనీయ
దీప కరండం
డిగ్రీలతోబాటు సమ సమాజపు
డిక్రీలు కూడా అందించే
మరమ్మత్తుల భేరుండం.

—అంత్య ప్రాసలతో అలరిస్తూ వెలుగువెన్నెల గోదారి తరగలాగా సాగుతోందా స్వరం. స్వరానికి చెవులు, భావానికి బుర్ర అప్పగించినా, కూర్చోవడానికి అనువైన స్థలం కోసం కళ్ళని కేంద్రీకరించాను. త్వరలోనే నా శరీరాన్ని ఆ హాల్లోని మా మాస్టర్ల కోసం కేటాయించిన కుర్చీల్లోకి చేరవేశాను.

ఆట బొమ్మలం కాదు మేం
అణు బాంబులం మాత్రమే!—
ఆదరిస్తే ప్రణయాన్ని అందిస్తాం!
వికటిస్తే ప్రళయాల్ని సృష్టిస్తాం!

—తారాస్థాయినందుకుని, ప్రెస్టేజ్ కోసం ఒకటికి, రెండుసార్లు చదివి, ముగించిందా అతివ. హాలంతా చప్పట్లతో దద్దరిల్లిపోయింది, నవలలూ సినిమాలూ, కథలు, అంటూ తేలిపోయే కన్నెపిల్లలు సామాజిక స్పృహతో 'భావకవిత్వం' అల్లడాన్ని చూచి ఆనందంతో నా చేతులూ కలిపాను చప్పట్లకి.

ఈ సభా నిర్వాహక సంఘ కార్యదర్శి — యూనివర్శిటీ లేడీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు —




## కె. వి. ఎల్. నరసింహారావు

'హైమ' స్టేజి మీదకు వచ్చింది. బంగారపు రంగు బెలూనులోకి, ఆరోగ్యంతో తొణికిసలాడే మంచి రక్తాన్ని పంపు చేసి, ఆ బెలూన్లోంచి కొన్ని మిలియన్ల కాంతిని వెదజల్లుతున్నట్లుంది ఆ సభలో వాళ్ళందరికి. వయసులో ఉన్న వారు ఆమెను చూడంగానే కళ్ళు మిరుమిట్లు గొల్పి వయసుడిగిన వారిలా విస్తుబోయి నిలుచుండిపోయారు. వార్ధక్యపు వడిలో ఉన్న వారు ఇంకా 'యువ్వన గుళికలు' తయారు చెయ్యలేకపోయిన శాస్త్రజ్ఞుల చేతకాని తనానికి విసుక్కున్నారు. మైకు వద్దకు వచ్చిన 'హైమ' చిరునవ్వు నవ్వి, సభకు వందనం చేసింది. సంటులు పోయిన ప్రజలపై అడవి పువ్వులు విసిరినట్లుంది. సభలో

అంతా విశ్శబ్దం. పేపర్లు దిద్దే ప్రొఫెసర్ల క్లాసుల్లో కూడా పిల్లికూతలేసే పిల్లగాళ్ళు, వెర్రి మొకాలేసుకుని మరీ కూర్చున్నారు ఆ 'పిట్ట'ని చూస్తూ.

ఒ ఏయోన్నతే కూతురైన హైమ, సభనుద్దేశించి ఉపన్యాసం మొదలు పెట్టింది.

...... మన మీ సాయంత్రం ఇక్కడ ఎందుకిలా సమావేశమయ్యామో మీ కందరికీ తెలుసు. అయినా, ఈ సమావేశం ఎందుకు ఏర్పాటయిందో తెలపటం నా బాధ్యత. అందుకే ఒ రెండు ముక్కలు మీ ముందుంచ బోతున్నాను.

'ఉయ్యాలను ఊపిన చెయ్యే జాతిని కూడా పరిపాలిస్తుంది' — అని చెప్పారు పెద్దలు.

"విజేయుడైన ప్రతి పురుషుడి వెనుకా ఒ స్త్రీ ఉంటుంది"— అన్నాడు షేక్స్పియర్.

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" అన్నాడు శాస్త్రకారుడు.

ఇంకా మరెందరో మరెన్నో సూక్తులు చెప్పారు కవిత్వాలు అల్లారు, కనకాభిషేకాలు చేయించుకున్నారు. కాని, ప్రస్తుత సమాజంలో 'స్త్రీ నిజస్థితి ఏమిటి? స్త్రీ, జస్ట్ ఒక భోగ్యవస్తువు అందంతో అలరిస్తూ పరిమళాలు వెద జల్లేంత కాలం శిరసున ధరించి, వడలి పోంగానే కాలరాయబడుతున్న బడుగు వస్తువు. నేటి సమాజంలో స్త్రీకి మనిషిగా మనుగడ లేదు. ఆమె కష్ట సుఖాలు, ఆమె ఆసక్తి, అప్రతిష్టలు పురుషుడికి చెందినా ? స్త్రీ అంటే — తల్లి — భార్య— కుమార్తె. మరి, అంతటి ఆడదాన్ని 'వరకట్నపు' శృంఖలాలలో బంధించి ఆరడి పెడుతోంది ప్రపంచం. ఈ సంకెళ్లను ఛేదించుకోలేక, వాటి బరువులు మోయలేక ఎందరో అభాగినులు ఆత్మహత్యల పాల్పడుతున్నారు. అంతటి ధైర్యంలేని వారు చచ్చి, బ్రతుకు తున్నారు.

స్త్రీ, పురుషులు కలిస్తేనే కాని సంఘం కాదు, గృహానికి వీరిద్దరూ సమాన హోదా కల యజమానులు. వారిద్దరి సమిష్టి జీవనమే దాంపత్యానికి నాంది, సంఘానికి పునాది. స్త్రీ జీవితానికి పురుషుడెంత అవసరమో, పురుషుడి జీవితానికి స్త్రీ అంతే అవసరం. ఒకే శరీరంలోని అర్ధభాగాలిద్దరూ— వారి కష్టాలకు నష్టాలకు ఇద్దరూ సమాన బాధ్యులే. మరి, వారి వివాహ ప్రసక్తి మధ్య అనురాగం, అన్యోన్యత కాకుండా డబ్బు ఎందుకు వారధి కావాలి? కట్నపు రాట్నంపై పురుషుడు స్త్రీ అస్తిత్వాన్ని ఎందుకు వడకాలి?

ఈ సమాజాన్ని

మా అందాలు లూటీ చెయ్యమనండి— మేం బాధపడం.
మా అనురాగాలు ఎంచమనండి మేం భయపడం.
మా కన్నెల వన్నెలు వరించండి— మేం చిన్నబోం
ముల్లెల మూటలు మరువండి — మనసా, వాచా కర్మా మీ వాళ్ళమవుతాం!
మీ జీవితాలను 'నందనవనాలు'గా మారుస్తాం.
ఇదే మా విన్నపం!

ఇంతటితో నేను శలవు తీసికుంటాను.

మిస్ హైమ 'ఇలాక్వెన్స్'కి సభలోని వారంతా ఆనందానందా కందళిత హృదయారవిందులయ్యారు. ఆమె ప్రతి మాట ఒక 'తూటా' అయింది. ప్రతి వారి హృదయాన్ని 'తూట్లు' పొడిచింది. యువకులకైతే, వెంటనే కనిపించినంత మంది అమ్మాయిల్ని పెళ్ళాడేసి, వరకట్న పిశాచాన్ని పారద్రోలేయాలనిపించింది — దేశం ఎంత అధోగతిలో ఉంది? అనిపించింది. మరిక, ప్రగతి ఎలా వస్తుంది! అనిపించింది ఛ! వెధవ దేశం! వెధవ మనుషులా అనిపించింది. ఈ దేశం వదిలయినా




Deltaram-NP-25 Tel

సహాయమునకు 58 మొత్తము గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 7 | 22 | 19 | 10 |
| 17 | 12 | 13 | 16 |
| 14 | 15 | 18 | 11 |
| 20 | 9 | 8 | 21 |

**5000.00 విలువగల బహుమతులు గెలవండి : ఎంట్రీ ఫీజు లేదు.**

మొదటి బహుమతి : వాచీలు, కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డు ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఏదైనా ఒకటి. కన్సొలేషన్ బహుమతి : అమెరికన్ డిజైన్ చీరలు లేక జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్లు కనీస ధరపై ఇతం వాటిలో వేరుగా వున్న ప్రత్యేక సొల్యూషనుకు మొదటి బహుమతి. అదే రకంగా వున్న సొల్యూషను కన్సొలేషను బహుమతి ఉండును. ఇది ఒక సేల్సు ప్రమోషన్ పథకం ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది.
ఎంట్రీలు 25 రోజులలోగా అందాలి.

తెల్ల కాగితముపై పదహారు ఖాళీ గడులను నమూనాలో ఉన్న విధంగా తయారుచేసి 6 (ఆరు) నుంచి 21 (ఇరవై ఒకటి) వరకుగల అంకెలను ఒకసారి ఉపయోగించి నిలువుగా అడ్డముగా అయి మూలగా ఎటుకూడినా మొత్తం 54 (ఏబది నాలుగు) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. బహుమతులు గెలుపొందినట్లు పంపు ఉత్తరంలో తెలియపర్చబడిన పద్ధతికి లోబడి బహుమతులు పంచబడును. వినోదము కొరకు ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొదటగా అందిన ఎంట్రీకు రు. 101/- స్పెషల్ బహుమతిగా ఇవ్వబడును.

**FASHION GARMENTS (TG-54)**
Post Box No 9421, DELHI-110051.

సరే, మనిషిగా బ్రతికెయ్యాలనిపించింది.

ఇంతలో, ఆ ఊరి మెడికల్ కాలేజీ లేడీస్ అసోసియేషన్ సెక్రటరీ, ప్రస్తుత సభా నిర్వాహక సంఘపు కన్వీనరు 'మిస్ కల్పన' స్టేజిమీదకు వచ్చింది. ఆమె అందం కవుల కల్పనా శక్తికే అందనట్లుగా ఉంది. ఏ శ్రీనాథుడ్నో ఆమె అందాన్ని, అలంకారాలే వాడకుండా చెపితే, ప్రతి గుడ్డివాడూ, ధృతరాష్ట్రుడి కోరికే కోరుకుంటారు. కాబోయే డాక్టరమ్మ ప్రజలకు వైద్యపు క్లాసు మొదలు పెట్టింది.

.... ప్రతి మనిషి 'గుండె'లోనూ మంచిరక్తం, చెడు రక్తం రెండూ ఉన్నట్లే, ప్రతి వారి మనసు లోనూ 'మంచి, చెడూ రెండూ ఉంటాయి. భారపు బ్రతుకు బండిని లాగించే కార్యంలో అతని 'మంచి చెడిపోవడం అనేది ఖాయం. కాని, గుండెలోని చెడు రక్తం వెంటనే ఊపిరితిత్తులకు చేరి, తన కల్మషాన్ని వదిలించుకుంటుంది. మాతృపిండాల్లో కడగబడి మంచి ముత్యంలాగా ప్రకాశిస్తోంది. కాని, నేటి సమాజంలో చెడిన మనసును బాగు చెయ్యడానికి, అతనికి 'ఆక్సిజన్' లాంటి ఆలోచనలు ఇవ్వటానికి ప్రయత్నాలు జరగడం లేదు. అందుకే అలాంటి ప్రయత్నాల్లో ఒకటే ఈ సభలూ, సమావేశాలూ. గుండెనుచేరిన చెడురక్తం ఊపిరితిత్తులకు చేరకుండా రక్తనాళాల్లో ఒక్కొక్కప్పుడు 'క్రొవ్వు పేరుకు పోతుంటుంది. ఆ క్రొవ్వు అక్కడిదే కావచ్చు. (థ్రాంబోసిస్ లేక మరెక్కడిదన్నా అక్కడికి చేరి మేట వెయ్యొచ్చు (ఎంబాలిజం) అలాటి అడ్డుకట్టలతో చెడిన రక్తమే తిరిగి,తి రిగి వివిధావయవాలకు పంపు చేయబడితే, ఆ 'రక్తం తాను కుళ్ళి, ఆ శరీరాన్ని కుళ్ళబెడుతుంది. ప్రస్తుతం సమాజంలోఆ లాంటి క్రొవ్వు ముక్కలు మేటవేసి, సమాజాన్ని కుళ్ళిస్తున్నాయి. కాని, సమాజం కుళ్ళకూడదు. కుళ్ళనివ్వం. మా మాటలకు ఆ మేట లు కరగకపోతే కత్తిపట్టి, ఆ భాగానికి శస్త్ర చికిత్స చేయడానికి ఏమాత్రం వెనుకాడం. ఆ విషయాన్ని ఎలుగెత్తి చాటడానికే, ఈరోజ మేమంతా కలసి, తీసికొ బోతున్న ఈ శపథం. ఉవ్వెత్తున లేచిన ఈ ప్రభంజనానికి తల వంచారా, బ్రతికి బాగుపడతారు. లేదా, ఏ సహారా ఎడారిలోకో, మరే బంగాళాఖాతంలోకో విసిరివెయ్య బడతారు. స్త్రీ ఆదిశక్తి. ఇదే ఆ శక్తి తీర్పు. చేతులు కలుపుతారో, చేతులు పొగొట్టు కుంటారో మీ నిర్ణయం!

—పయోధర ప్రచండ ఘోషలాగ, రుంరుమా నిల షడ్జధ్వానం ఒనరిస్తూ విశ్రమించిందా అతివ. ఆ వడగళ్ళ వానకు ఒళ్ళు, కళ్ళు అప్పగించి కూర్చుండి పోయింది సభంతా.

ఇంతలో ఒక యువకుడు రంగ ప్రవేశం చేశాడు. అధ్యక్షుల వారి వెనుకకు వెళ్ళి ఏవో గుసగుస లాడాడు. మైకుముందు కొచ్చి నిలబడ్డాడు. పసిడి బంగారపు వన్నె కాకున్నా, పచ్చగానే ఉన్నాడు అనవచ్చు. ఒప్పుకునే వాళ్ళుచామనఛాయకన్న ఓ పిసరెక్కువనే ఒప్పుకుంటారు. ఉంగరాల జుట్టు లేదు కాని, బాగా పెంచుకుంటేఉంగరాలు తిరిగేటట్లుగానే అనిపిస్తోంది జుట్టు. కాని, అప్పుడా ఉంగరాలు చిక్కుపడిపోయి మొదటికే మోసం వస్తుందనుకున్నాడేమో! ఈ కాలపుకుర్రాళ్ళలాగా చెవుల క్రిందికిదించలేదుక్రాపుని. కళ్ళలో తీక్షణమైన కాంతి, ముఖంలో విలక్షణమైన స్ఫూర్తి గోచరిస్తున్నాయి. టక్ చేసే ప్రయత్నంలో చిరుబొజ్జను చిద్విలాసంగా జనాలకు 'ఎగ్జిబిట్' చేశాడు.

"సభకు నా వందనాలు. నాపేరు సుబ్బారావు. ఈ యూనివర్శిటీ లోనే ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్నాను. మరో మూడు నెలల్లో నా బ్రతుకు నేను బ్రతకటానికి వీలయ్యే పట్టా సంపాదించు కుంటాను. కూలి చేసైనా కాళ్ళ మీద నిలబడి నా సంపాదన సంపాదించుకోగలిగిన వాడిని. నా అందం మీరంతా చూస్తూనే ఉన్నారు. నా కారెక్టరు మంచి కాకున్నా చెడు కాదు. కోలబద్దల అనలేను కాని నా స్నేహితులునుంచి నన్ను తెలిసిన మాస్టర్లు ఇచ్చిన సర్టిఫికెట్సులో 'మంచి' అనే వ్రాసుంది. అజాతశత్రుడ్ని కాకున్నా ఎందరికో పరిచయస్తుడ్ని. కొందరికి ఆప్తమిత్రుడ్ని. నాకై నేను ఎవ్వరికి శత్రువును కాదు. ఇప్పుడీ సభలో మూడు వందలకు పైగా యువతులు ప్రతిజ్ఞచేయబోవటం నాకెంతో నచ్చింది. వారి ఆదర్శానికి ఈ వేదికమీదే చేయూత నివ్వటానికి సిద్ధం. అందుకు మీరెవ్వరూ అభ్యంతరంతెలపరని, ఆమోదిస్తారని ఆశిస్తున్నాను."

సభంతా అతని ఆచరణ శీలతకు దిక్కులు పిక్కటిల్లేటట్లుహర్ష ధ్వానాలు వెలిబుచ్చారు. హిప్ హిప్ హుర్రేలు! మిన్ను ముట్టాయి. అధ్యక్షులైన మంత్రి గారు అవకాశం జారవిడవకుండా తమ హర్షం వెలిబుచ్చారు. యువతి ఇలా ముందుకు రావాలన్నారు మరి ఆ అమ్మాయి ఎవరో చెప్పి, మా మనసుల్ని లాలించమని అడిగారు. సభ ఉత్సుకతతో నిశ్శబ్దాన్ని అంగీకరించింది.

## సంజీవి సరోజిని

కాకుల మూకల్లో
కోకిల ఆమె
ఎండిన బీడుల్లో
తొలకరి ఆమె
భయానల వలయంలో
అభయం ఆమె
చితికిన బ్రతుకుల్లో
చిరు దీపం ఆమె
కష్టల కూటంలో
కలయిక ఆమె
ఈర్ష్యా జ్వాలల్లో
కుంభ వర్షం ఆమె
అజ్ఞానపు సుడిగుండంలో
విజ్ఞానపు తెప్ప ఆమె
విగత జీవుల పాలిట
సంజీవి సరోజిని ఆమె.

లక్ష్మీరమణ

సుబ్బారావు సభంతా కలియ చూశాడు. గొంతు సర్దుకున్నాడు. ఇందరు అమ్మాయిలను కూర్చి, ఈ సభను నిర్వహించి ఎందరిలో నిద్రావస్థలో ఉన్న ప్రగతిశీల భావాలను జాగృతావస్థలోకి తెచ్చిన ఈ సభా నిర్వాహకులెవరైనా సరే, వివాహం చేసుకోవడానికి తను సిద్ధమని బహిరంగపు ప్రకటన చేశాడు.

జనాలు నిశ్చేష్టులయిపోయారు. మంత్రిగారు ఆరి పిడుగా! అనుకున్నారు. వారి కళ్ళముందు ఆ సభా నిర్వాహకులు పలుగురు కదిలారు— 'మిస్ హైమ! ఎమ్మెల్యే కూతురు. అందాల భరిణ, హాలీవుడ్ అంశ, పరువాల పుట్ట, ధనాగారాలకు బీగం, ఆమెను చేసుకుంటావా! ఇక కట్నం ఎందుకు?......మిస్ కల్పన అందాల హరివిల్లు, ఎందరో ప్రాణాల్ని తన చేతుల మీదుగా పంపాల్సిన డాక్టరు, ఆ చెయ్యి చేత నాడి పట్టించుకోవాలంటేనే, పూర్వ జన్మలో పుణ్యం చేసుండాలి. ఇండియా జనాలకెవ్వరికీ ఆ అర్హతలేదు. ఏ దొరల నాడిలో చూడాల్సిన ఆమెనా వీడు పెండ్లాడేది? వాళ్ళ నాన్న పెద్ద ఫారిన్ రిటర్న్డ్, వాళ్ళ కారు ఖరీదు చెయ్యదు వీడి ఇంజనీరింగ్ డిగ్రీ. ఇక కట్నం ఎందుకు?

....'మిస్ కమల. 'కమలా ఫర్టిలైజర్స్', 'కమలా సిమెంట్సు' మరియు 'కమలా సింథటిక్స్' వగైరాల సోల్ ప్రొప్రైటర్‌గారి కుమార్తె. ఆయన చేతిలో ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎం.పి.లు, కీలుబొమ్మలు. ఈ వెధవ స్టేటసుకు వీళ్ళంతా స్కైస్క్రేపర్సు. తలెత్తి మెడనొప్పి పుట్టేదాకా చూసి పోవాల్సిన వీడు ఆ భవనపు పైఅంతస్తులో కూర్చోవాలనుకోవడమా!? ఎంత హాస్యాస్పదం!?

జనాలకు జరుగుతున్న కథనం మీద కుతూహలం పెరిగి పోయింది. చప్పగా నడుస్తున్న 'కథ చటుక్కున మంచి మలుపు తిరిగి, మెరుపులా సొగసు తున్నట్లనిపించింది. అదేమిటో! విడ్డూరం! ఒక్కొక్కప్పుడు జనాల్లో ఒక్కొక్కళ్ళే సపోర్టు చెయ్యాలని పిస్తూంటుంది. ఇదమిత్థమని కారణాలూ ఉండవు. అందుకే, వాళ్ళని మరే కారణం చూపించి మరెవ్వరూ ఆకట్టుకోలేరు. వాళ్ళ దృష్టి మరల్చలేరు. అందునా అలాంటి జనాలకు మనదేశం పెట్టింది పేరు కాబట్టే ప్రస్తుతం'సుబ్బారావు'ని సభావని'ష్టాండింగ్ ఒవేషన్' ఇచ్చింది. జనాల తీర్పుని అంగీకరించి, వారి అభిప్రాయాలకు అనుగుణంగానె పోతున్నామని నమ్మించే ప్రయత్నం చేస్తుంటారు నాయకులు. ఆ ప్రయత్నం లోనే — పోలీసులకు కనుసంజ్ఞ చేయకుండా కడుపు మండిపోతున్నా, చిరునవ్వు చిందిస్తూ కూర్చున్నారు అమాత్యులవారు.

ఇంతలో సభా నిర్వాహక సంఘం తరఫున 'వైస్ చాన్సలర్ మైకు ముందు కొచ్చి—'మిస్ హైమ వివాహం ఫలానా ఎం. పి. గారి కొడుకుతోనూ 'మిస్ కమల వివాహం ఫలానా మంత్రిగారి కొడుకు తో కట్నాల ప్రసక్తి లేకుండానే, మనసులు కలసిన శుభవేళ నిశ్చయమైంది.ఇక 'మిస్'కల్పన, తమ కాలేజీలోనే ఫస్టు క్లాసులో ప్యాసయి, రేపో మాపో అమెరికా వెళ్ళబోతున్న 'డాక్టర్ కిరణ్ తో జరగబోతోందని, వీరిది ప్రేమ వివాహం అవటంతో కట్నప్రసక్తే లేదని, ప్రకటించారు. ప్రగతిపథ,


ఇప్పటికీపరిగెత్తి, ఆవలి ఒడ్డు చేరిన ఈ అతివలు ఎందరో అతివలకోసమే వడుం కట్టి సమాజోద్ధారణకై ఇలాంటి చైతన్య కార్యాలు చేపట్టారని రోడ్డుకు ఈవలివైపున్న 'సుబ్బారావు',రోడు దాటిన వారిని కలుసుకోలేక పోతున్నందుకు నిరాశచెందవలదని, ప్రస్తుతానికి వేదిక వదలి ఇంకా, ఆ రోడ్డు మీదకి రాని వేల వనితలకు చేయి అందించవలసినది సలహా యిచ్చారు. అసలు యీ కార్యానికి ముందు కొచ్చినందుకు సుబ్బారావుని అభినందించి కూర్చున్నారు.

సుబ్బారావు ముందుకొచ్చి మైకు పట్టుకున్నాడు. గొంతు సర్దుకొని, నోరు విప్పాడు. 'డియర్ ఫ్రెండ్స్ నేనీ బంగారు బొమ్మల్ని, ధనవంతుల బిడ్డల్ని, సొంతం చేసుకోవాలని అనుకోవడం లేదు. కాకుంటే, వరకట్న పిశాచపు ప్రచండ నాట్యానికి తాళాలు వేస్తూ తిప్పట్లు కొడుతూ, వట్టువాంగం నడిపే కొన్నివేల కారణాల్లో కొన్ని కారణాలు సోదాహరణంగా మీ ముందుంచాలనే ఈ ప్రయత్నం చేశాను.

వృక్షశాస్త్రంలో 'ఫెరన్' అనే మొక్క గురించి చెప్తారు మనకు. ఆ మొక్కకు 'ప్రోథాలస్' అనేదశ ఉంటుంది. అందులో ఆర్కిగోనియా (స్త్రీ) అంథరీడియా (పురుష) అనబడే జననేంద్రియాలు ఉంటాయి. ఆ ప్రోథాలస్‌లో పైవేపున్నవుంటాయి ఆర్కిగోనియా— 'ఆర్క్' అంటే మెరుపు. మెరుపులెప్పుడూ ఆకాశంలో ఉంటాయి. ఆ మెరుపువైపు ఆశగా లేక ఆబగా చూసే మగవాళ్ళు క్రిందుంటారు. ఇది నిజంగా మగవారికన్నా ఆడవారు అధికస్థానంలో ఉండాలని ప్రకృతి మనకిస్తున్న సందేశం. వెనుకటిరాల్లో స్త్రీకి అంతటి ఉన్నత స్థానం ఇచ్చారు. స్త్రీని ఆకాశంలో కూర్చోబెట్టారు సున్నితమైన జీవికి, సున్నితమైన పనులప్పగించారు. (సాధ్యమైనంత.) మృదువుగా బతికించారు — ఆరోజుల్లో ఆమెకు ఆస్తి హక్కులేదు. అందుకని ఆమె జీవితానికో 'సెక్యూరిటీ'—రక్షణ కలిగించేందుకు కొంత 'ధనం' యిచ్చేవారు. దానికి 'కట్న కానుకలు' అన్న పేరు పెట్టారు. ఆ ధనం మూలధనంగా ఆమెభర్త ప్రొడక్షన్ వర్కుకు ఉపయోగించే వాడు. పాలమో పుట్లో కొని, దానిపై రాబడిని ఆమెకిచ్చి, ఆమెకూ కొంత ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించారు.ఆమెఆస్తి ఆమె తర్వాత ఆమె కూతుళ్ళకు సంక్రమించేది. అందులో మగవారికి ఏ మాత్రం భాగం లేదు. కూతుళ్ళు లేకుంటే మనుమరాళ్ళకె కదా ఆస్తి. ఆ రకంగా స్త్రీకి సర్వత్రా గట్టి రక్షణ కల్పించే వా 'కట్న కానుకలు', అలా మొదలయింది 'కట్నాల వ్యవస్థ'.

—కాని, ఈరోజు స్త్రీ సున్నిత మనస్కురాలే కాదు. కష్టజీవి కూడా. సున్నితమైనపనులకే పరిమితం కాకుండా అన్ని రంగాలలోకి అడుగిడిందీనాడు. కొందరు మగవారు కూడా చెయ్యలేని మోటుపనులను సహితం, యాంత్రిక సహాయంతో అవలీలగా చెయ్యగలుగుతోంది. ఏ తండ్రో, అన్నో. రొకమరో రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని అధిగమించి, తనకుతానే రక్షణ కల్పించుకునే స్థితికి చేరుకుంది. తానూ సంపాదనలో పాలు పంచుకుంటోంది. మగవాడి అస్తిత్వాన్ని కో స్థిరత్వాన్ని ఇస్తోంది—అందువల్ల ఆమెకు మరెవరో 'కట్నం' రూపంలో రక్షణ కల్పిస్తామంటే వల దంటోంది. తాను 'స్వయంసమృద్ధి' సాధించినందున తన్ను తన్నుగానే గుర్తించి గౌరవించమంటోంది.

కాని, 'నల్లమందు' మత్తుకు అలవాటు పడి మకిలి పట్టిన యీ సమాజం ఆ బద్ధకపు ముసుగును వదులు కోవటానికి ఇష్టపడటం లేదు. కష్టపడాల్సిన అవసరం లేకుండానే వస్తున్న ఆ డబ్బును, ఆడబ్బు యిచ్చే మత్తుకు దాసోహమంటోందీ ప్రజ. అందుకే స్త్రీ జనావళీ, ఈ సమాజపు మత్తు నొదిలించడానికి పూనుకుంది. అది నిజంగా ముదావహం. కాని, స్త్రీలోకం ప్రకటిస్తున్న ఈ తిరుగుబాటు ఎలా ఉంది? ఏ పంథాలో ఉంది? అని. ఆలోచించవలసిన అవసరం మన కెంతైనా ఉంది.ఆ 'స్త్రీ' పురోగమన తరంగాల్ని తమ స్వార్థపు గావాంచాలో కట్టిలాక్కెడుతున్న రక్కసుల బారినుండి ఆ 'ఎడోలిసెంట్' విమెన్‌ని మానసికంగా పెంచి మంచిదారికి మళ్లించి విజయపు ధ్వజమెత్తించడానికై ఈ మేధావి ప్రపంచం నడుం





5000/- నగదు మరియు బహుమతులు

గెలుపొందండి.

నమూనా మొత్తం—34

| | | | |
|---|---|---|---|
| 1 | 16 | 13 | 4 |
| 11 | 6 | 7 | 10 |
| 8 | 9 | 12 | 5 |
| 14 | 3 | 2 | 15 |

ఎంట్రీ ఫీజు లేదు.

మొదటి బహుమతి : టెలివిజన్, లేక రిఫ్రిజిరేటర్ లేక 3000/— నగదు. కన్సొలేషన్ బహుమతులు: అమెరికన్ డిజైన్ శారీలు, లేక జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ సగం ధరపై. మరి ఏ ఇతర సొల్యూషన్‌తో సరిపోనిదానికే మొదటి బహుమతి. ఇది అమ్మకాలు పెంచుటకై ఒక పథకం. ప్రమోటర్ల నిర్ణయమే తుది నిర్ణయం, ఇదే లీగల్ బైండింగ్.

నిబంధనలు: పైన చూపబడిన నమూనా మాదిరి 16 గళ్ళలో ఏవైపు నుండి కూడినా, 38 వచ్చునట్లు 2 నుండి 17 వరకు గల అంకెలను వాడవలెను. వాడిన అంకెలు వాడరాదు, విజేతలకు పోస్టేజీ ఛార్జీలు, ప్యాకింగ్ ఛార్జీలు, డిపాజిట్ చేయుటకై తెలియపరుచబడును. కుటుంబానికి ఒక ఎంట్రీ మాత్రమే. మా ఆఫీసుకి ముందుగా చేరిన ఎంట్రీకి 101/— బహుమతి. ఎంట్రీలు 20 రోజులలో చేరవలెను.

**MUKESH ELECTRONICS (TL)**
**Manakpura – New Delhi-5**

కట్నాలి.

ఈ 'వరకట్నపు వ్యవస్థ ఇంత విశృంఖల విన్యాసాలు ప్రదర్శించడానికి దోహదం చేస్తున్నవిగా చెప్పబడుతున్న కొన్ని పదుల కారణాల్లో నేనుముఖ్యం అనుకుంటున్న మూడింటిని విశ్లేషించుతాను. జబ్బు రావటానికి గల కారణాలు తెలుసుకుని, వాటిని నిర్మూలిస్తే జబ్బు సమూలంగా తగ్గి పోతుంది కదా! ఆ కారణాల్లో మొదటిది 'పావర్టీ' అదే దారిద్ర్యం. మన దేశం బీదదే. కాని, మనకన్నా బీద దేశాలు ఎన్నో ఉన్నాయి. కాని, అవన్నీ కూడా ఇంత నికృష్టంగా ఉన్నాయా? అంటే, 'లేవు' అనే జవాబు వస్తుంది. కాబట్టి 'దారిద్ర్యం' ఒక ముఖ్య కారణం కానేరదు. రెండవది—'నిరుద్యోగం' — 'కట్నాల వ్యవస్థ కొండలెక్కి కూర్చుని క్రింద వారి పైకి బండలు దొర్లించి వికటాట్ట హాసం చెయ్యడానికి కారణం,యువకులకు ఉద్యోగాలు లేకపోవడం. పిల్లలు పెళ్ళి వయసు సంపాదించుకోగలుగుతున్నారేగాని, పైసలు ఆర్జించి పెళ్ళాన్ని తెచ్చుకోగల అర్హతను అందుకోలేక పోతున్నారు. దీనికి తోడు అబ్బాయిల, అమ్మాయిల అస్తవ్యస్తపు విస్ఫూర్తి మరో చేయి అందిస్తోందా రక్కసికి. కాని, ఇదేం పరిష్కరించలేని సమస్య కాదు. కొంత ప్రయత్నంతో త్వరలోనే అధిగమించవచ్చు యువత ంగా సమస్యను. కాని, 'నిరుద్యోగ సమస్య ప్రళయ నిలయ భయంకర భీకర నృత్యాలు చేసే అతిపెద్ద దేశాల్లో మరి కానరానంతగా లేదీ వ్యవస్థ. దీన్ని బట్టి ఇదికూడా స్ట్రైన్ ఇవ్వవలసిన కారణం కాదు.

ఇక మూడవది— మన సమాజం త్వరితంగా అధిగమించగలిగేది— "కలల బ్రతుకులు—యువతీ యువకులను పూరిస్తున్న ఆగా కలలకు అభ్యంపోసి ఆడిస్తున్న స్వార్థపరుల కుట్రలు"—కూతురు పెళ్ళి కొచ్చి 'కట్నం నెత్తిమీద కెక్కటంతో 'చిపుక్కు మన్న పురుషోత్తములు ఎందరో కట్నాలమీద 'సెటైర్లు వంచుతున్నారు. వారే, తమ కొడుకుల కెంత కట్నం రాబట్ట వచ్చో, లెక్కలు వేసుకుంటూ తీసుక పడుతున్నారు. రాజకీయ నాయకులు తీర్మానాలు చేసి, వరకట్నపువారాలూ, పక్షాలూ ప్రకటించి వోట్లు నొల్లుకుంటున్నారు. 'కీర్తి కండూతి ప్రచార కాంక్షగల ప్రబుద్ధులు; సభలు, సమావేశాలూ జరిపి—పేపర్లలో ఫొటో లొత్తించుకొని, బిరుదులూ బహుమానాలూ, పొందుతున్నారు. ఆ సెక్టరులో జనాలకు 'సెక్యూరిటి తరతరాల వ్యవస్థ అందించిన ఇనుపగోడ ఏ ఇరుకువాడ ప్రజలూ దాకి రాలేని 'చైనా గోడ అది. అందుకే సెక్యూరిటి కోసం, మామూలు జనాలు, ఎగబడే కట్నాల ప్రసక్తికి వీరిమధ్య తావు లేదు. వారు అందువల్ల ప్రగతి పథంలో రోదసీ యానం చేసిన జీవులు. అందుకే ఎమ్మెల్లేగారి అమ్మాయికీ, 'ఎం. పి. గారి అబ్బాయికి మధ్య ఉన్నది సింపుల్ 'మనసులు' కలవటమే! కాకుంటే, ఆబ్బాయి ప్రేమిద్దామనుకుని త్రిప్పిన మధ్య తరగతి అమ్మాయి గతి మధ్యంతరం! ఆ అమ్మాయి విశాల హృదయం వెంట త్రిప్పుకున్న బీదవాడి 'గతి' స్టేటసు గోడల మధ్య 'సేండ్ విచ్'!!

—కొండొకచో, స్టేటసుకు తగిన వాడినీ, కట్నం ప్రసక్తి లేకుండానే వివాహమాడతారు కొందరు. ఎప్పుడు? ఆ అబ్బాయి అత్యంత మేధావంతుడై లోకజ్ఞానం,జీవితం మీద అవగాహన లేనివాడై ఏ అమెరికాలోనో, దర్జాగా బ్రతకగలిగిన అరలలు సంపాదించగలిగిన 'మెటల్' ఉన్నవాడైతే అతని కట్నపు ప్రసక్తి లేకుండా వరించి అతన్నంత చేసిన వారికి అందకుండా ఏ అమెరికాలోనో 'కాపురం' పెట్టడానికి ...

సంఘటనలను మాత్రమే చూచి, వాటి వెనకున్న తతంగాలనెరగని 'గ్రారెలు' వీరు అందించే నినాదాలకు గొంతు కలిపి, వారిలా బ్రతకాలనే ఆశతో, తమ నిజ స్థితి మరిచి కట్నాలు ఆశించని బడుగు యువకులను కాలితే ఉన్న, నాలిగ్గరిడీలు చేయబోయి,కుదిళ్ళు పడుతున్నారు. మరి కొందరు యువతులు పెద్దస్థితి కోసం ప్రాకులాడుతూ కట్నాల వరవడిలో కొట్టుకు పోతుంటే మరి కొందరు యువకులు అవసరాల ఉడుము పట్టుని వదిలించుకుంటే ఇకముందు పెద్ద స్థితిలో బ్రతకవచ్చన్న ఆశతో కట్నాలకోసం ఆరాట పడుతున్నారు.

ఈ దేశంలో 'రాట్నం వడకి ప్రపంచాన్ని గడగడలాడించాడు గాంధి' ఆ ప్లేసులో కూర్చుందీనాడు 'కట్నపు బ్రాంది'. ఆ రాటాన్ని వడుకులూ సమాజాన్ని అల్లకల్లోలం చేస్తోంది.

'కన్య రూపవంతుడినీ, కన్యాదాత కీర్తి ప్రతిష్టలనూ, కన్న తల్లి ధనవంతుడినీ కోరుకుంటారనీ— జనవాక్యం. అది 'విద్య'లేని ఎదగని పురాతన స్త్రీ. కాని, ఎదిగిన నేటి వనిత 'మనసున్నమగాడ్ని' 'మనుగడ ఏర్పరచే మనిషి'ని కోరుకుంటుంది. —కాని, ఎదిగీ ఎదగని ఈ కాలపు కన్య కోర్కెమేది— 'సినిమా హీరోని. ఆ మనిషికి డబ్బుండాలి. కార్లుండాలి. ఆ కార్లల్లో తనని రాణిలాగా కూర్చోబెట్టి తను చెప్పినట్లు తన చుట్టూ తిరిగే 'కుక్క'లాంటి మనస్తత్వం ఉన్నవాడు కావాలి. వాడే ఆదర్శమొగుడు. మరి. అంతటి తీరిక, వోపిక ఉన్న వాళ్ళు మనదేశంలో చాలా కొద్దిమంది. అలాంటి వారికోసం అర్రులు దాచే ప్రయత్నంలో కట్నాలు చెరవేస్తున్నారీ కాలపు ఆడవారు. ఇదేవిధంగా 'సినిమా బ్రతుకుల' కోసం కలలుకంటున్నారు యువకులు. అందుకు గాను కష్టపడకుండా వచ్చే 'నీచకట్నం' కోసం అర్రులు చాస్తున్నారు.

అందువల్ల అమ్మాయిలూ కలల్లోంచి బైటికి రండి. అనవసరపు సభలూ, సమావేశాలూ, ఏర్పరచి, ఏదో చేస్తున్నామన్న భ్రమలో బ్రతుకులూ మీ కలలు తీరక 'కన్య'లుగా మిగిలిపోయి, అసంతృప్తిని మోయకండి. కాకుంటే, ఆ 'కలలు' తీర్చుకోడానికి కట్నాలు' అందించకండి. అంతస్తుల బేధాలు ఆలోచించకుండా మనసున్న మగాడ్ని, మీ మనసుకు విలువనిచ్చి, మీ వ్యక్తిత్వానికో మనుగడ నిచ్చే మగాడ్ని మీరు, మీ పిల్లలకూ కడుపుకు సరిపడా కూడూ వంటికి సరిపడా గుడ్డా ఇవ్వగల 'మగాడ్ని' వరుడిగా వప్పుకోండి. అదనపు 'క్వాలిఫికేషన్ల' గర్విష్టి 'మధనం ఆరంభించి, అవి ఉన్న వార్ని ఆకట్టుకునే ప్రయత్నంలో హారాలూ కట్నాలు అందివ్వక తప్పదు. ధనం అహం అన్నీ ఉన్న పై సమాజపు ప్రజలను చూచి అలాంటి జీవితం కోసం అర్రులు చాచి, కట్నాలను ప్రోత్సహించకండి. సిరి విడిచి సాము చేయడం మాని ప్రపంచాన్ని పరిశీలించి, ఆదర్శానికి ఆహ్వానం పలకండి.

అబ్బాయిలు అందుకునే పై పుష్పందున వారిలో మార్పు వెంటనే రాదు. అందువల్ల వస్తుపోతున్న మీరన్నా సరైన పంథాలో ముందడుగెయ్యాలి. అరుపులు మాని, ఆచరణలోనికి దిగమని నా మనవి."

కరతాళ ధ్వనుల మధ్య అమ్మాయిల చిరునవ్వుల ఆశీర్వాదంతో, పోలీసుల కస్టడీలోకి చేరాడు సుబ్బారావు పబ్లిక్ న్యూసెన్సు చేసినందుకు. కాస్త కూడా 'కాన్సెప్ట్' ఉన్న ఆ కుర్రాడ్ని చూసి మచ్చుటవేసి జామీను మీద విడిపించుకురాడానికి బైట పడ్డాను నేను.

మరునాడు సభ యథాప్రకారం జయప్రదంగా ముగిసిందన్న వార్త చదివి, తలెత్తిన నాకు క్రొత్తగా అలుముకున్న సిగ్గుతో నిండిన ముఖంతో మంచి మొగుణ్ణి పొందుతున్నానన్న ఆనందంతో ఇంట్లో తిరగాడుతున్న మా అమ్మాయి కనిపించింది.

కాబోయే అల్లుడికి రాబోయే గవర్నమెంటు ఉద్యోగానికి అడ్డం రానున్న పోలీసు కేసు రికార్డవకుండా తప్పించి వచ్చినందుకు నా ప్రయోజకత్వం గురించి ముచ్చట పడుతూ ఆ ముచ్చటను ముఖంలో ప్రకటిస్తూ మరీ, మా ఆవిడ నా పక్కనొచ్చి కూర్చుంది. *

డా॥ పి. వి. కె. రావ్, B.A.

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్ - వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు. దురభ్యాస ములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు...
రావూస్ క్లినిక్
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.
SUVARNA

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిట్-డి.గోపాలాచార్యులవారి
జీవామృతము
69 సంవత్సరములకు పైగా ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమము
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు.17.